



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 23 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 8

# జనవరి 5 లోపు పర్యాటక ప్రాంతం వివరాలను పంపాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- తెలియని (అన్ సీన్) పర్యాటక ప్రదేశాలను ప్రపంచానికి తెలిపేందుకు ముందుకు రావాలి
- 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ కాంటెస్ట్ గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** జనవరి 5 లోపు ఇప్పటివరకు తెలియని (అన్ సీన్) పర్యాటక ప్రదేశాలను ప్రపంచానికి తెలిసేలా పర్యాటక ప్రాంతాల వివరాలను పంపాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లో సోమవారం జిల్లా కలెక్టర్ 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ కాంటెస్ట్ గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న ప్రకృతి అందాలకు, మంచి లోకేషన్స్ కు పర్యాటకంగా గుర్తింపు, ఆదరణ తీసుకుని వచ్చేందుకు

మిగతా 2 లో...

# వేడుకగా నూతన సర్పంచ్ ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం

లోపలి పేజీల్లో...




## ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా..
# పకడ్బందీగా తయారు చేయాలి

- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు.ఎస్.ఐ.ఆర్. నిర్వహణ,ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సమీక్షించి,అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం అధికారులతో

మిగతా 2 లో...

# మతిభ్రమించిన మాటలు మానుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే సండ్ర.

- మీరేమీ సత్య హరిచంద్ర ని వారసుల కారు.
- అన్ని రకాల మాఫియాను ప్రోత్సహిస్తున్నది మీరే.



**కల్లూరు డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :** స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజా విశ్వాసాన్ని కోల్పోయి ప్రతిపక్షాలపై విషం జల్లుతూ ఓట్లు వేసిన ప్రజలను అవమానించేలా ఒక ఎమ్మెల్యే కానీ వ్యక్తి మాట్లాడే మతిభ్రమించిన మాటలు మానుకోవాలని

2 లో...

## గ్రూప్ ఉద్యోగులు ప్రజలకు
# మెరుగైన సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జవాబుదారితనంతో పనిచేస్తూ ప్రభుత్వ వ్యవస్థ పై నమ్మకం పెంచాలి
- బిసి సడ్డీ సర్కిల్ లో కోచింగ్ తీసుకొని గ్రూప్ 3,4 లలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ప్రభుత్వ వ్యవస్థ పై నమ్మకాన్ని పెంచుతూ కొత్తగా నియమితులైన ఉద్యోగులు జవాబుదారితనంతో పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని

మిగతా 2 లో...

## జనవరి 5 లోపు పర్యాటక ప్రాంతం వివరాలను పంపాలి

(మొదటి పేజీ తరువాయి...)

ప్రభుత్వం 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ కాంటెస్ట్ ప్రవేశ పెట్టిందని అన్నారు.ఖమ్మం జిల్లా ప్రజలందరూ ఈ కాంటెస్ట్ లో పాల్గొనాలని, తెలియని ప్రదేశాలను ప్రపంచానికి తెలిపేందుకు ముందుకు రావాలని అన్నారు. నేచర్, వైల్డ్ లైఫ్ హెరిటేజ్ , వాటర్ బాడీస్, రిసార్ట్స్, స్పిరుచువల్, అడ్వెంచర్, ఆర్ట్ అండ్ కల్చర్ వంటి థీమ్ లలో ఉన్న ప్రదేశాల వివరాలు పంపాలని అన్నారు.ప్రతి ప్రదేశం యొక్క 3 ఫోటోలు, 60 సెకండ్లకు సంబంధించిన వీడియో, 100 పదాలతో ఆ ప్రాంతం యొక్క వివరాలను జనవరి 5 లోగా https://FORMS.GLE/VVJB7NZWBUZ7WW.JY6 నందు పంపాలని, సంక్రాంతి సందర్భంగా విజేతలను ప్రకటించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కాంటెస్ట్ లో మొదటి బహుమతి 50 వేల రూపాయలు, రెండో బహుమతి 30 వేల రూపాయలు, మూడవ బహుమతి 20 వేల రూపాయలు ఉంటుందని, 10 మందికి కాంప్లిమెంటరీ బహుమతుల క్రింద హరిత హోటల్స్ లో 2 రోజులు, ఒక రాత్రి స్టే లభిస్తుందని, 100వీకెండవండర్స్ కాప్చరతేన్సిన్,హరితహోటేల్స్తెలంగాణాటూరిజం హ్యాష్ ట్యాగులను వినియోగించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా,జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందీగా తయారు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న ఓటరు జాబితాలో 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వారి జాబితా, 40 సంవత్సరాల కంటే ఎక్కువ ఉన్న వారి జాబితా సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ గతంలో 2002 లో నిర్వహించడం జరిగిందని, ఎస్.ఎస్.ఆర్. 2025 జాబితాలో 40 ఏళ్ళ కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిని ఎస్.ఐ.ఆర్. 2002 జాబితాతో మ్యాపింగ్ ప్రక్రియ బూత్ స్థాయిలో 15 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఎస్.ఆర్. డేటా తో సరిపోల్చి చూసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో తహసిల్దార్లు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ అన్సారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన అయిత గాని వెంకటరమణ నాగేశ్వరరావు

**గ్రామాభివృద్ధిలో సర్పంచ్ల పాత్ర కీలకం. తుంబూరు దయాకర్ రెడ్డి**



**పాలేరు ఆర్.సి డిసెంబర్ 22 ప్రజాజ్యోతి:** గ్రామాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలని ఆయన సూచించారు. సోమవారం కూసుమంచి మండలం పరిధిలోని జీళ్ళచెర్వు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అయితగాని వెంకటరమణ నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ నల్లమల్ల శేఖర్ రావు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా జీళ్ళచెర్వు సర్పంచి. వెంకటరమణ నాగేశ్వరావు, ఉపసర్పంచి నల్లమల్ల శేఖర్ వార్డ్ సభ్యులు 1. పెంద్ర. అంజయ్య, 2 కుమ్మరి కుంట్ల పద్మ, 3. లింగన్న బోయిన సత్యవతి,4. కొండ ఉదయ్,5. గోపి రమా దేవి, 6. అయిత గాని నవీన్ కుమార్,7. మండవ. వీరబాబు, 8. గోపి రవి, 9. గోపి.రాజేశ్వరి,10. నల్లమల్ల శేఖర్ రావు గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ,ఉప సర్పంచ్ వార్డు సభ్యులను తెలంగాణ రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సర్పంచి ఉపసర్పంచి పాలకమండలి సభ్యులను అభినందించిన శాలువాలు కప్పి సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలతో ఎల్లప్పుడూ నిబద్ధతగా ఉంటుందని, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రూప్ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ప్రభుత్వ బీసీ సడ్డీ సర్కిల్ నందు గ్రూప్ ఉద్యోగాలకు శిక్షణను తీసుకొని పోటీ పరీక్షలలో ప్రతిభ కనబర్చి మెరుగైన ర్యాంకులతో గ్రూప్ 3, గ్రూప్ 4 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు కలెక్టర్ కు పూలమొక్కలను అందించి మర్యాద పూర్వకంగా కలిసారు.కొత్తగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియమకం అయిన వారిని కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థను బలోపేతం చేసేందుకు పోస్టింగ్ ఎక్కడ వచ్చిన మంచి పని చేస్తే గుర్తింపు వస్తుందని,ఉత్తమంగా పనిచేస్తున్న వారికి ప్రోత్సాహం ఉంటుందని అన్నారు.ఉత్తమ సేవలతో పనిచేసే శాఖకు,జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ కార్యక్రమాల అమలు చేసేందుకు బాధ్యతతో పనిచేయాలని, మీపై అధికారులతో కలిసి వృత్తి పట్ల, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ఉత్తమ సేవలతో అందరి అభిమానం పొందుతూ మంచి పేరు తేచ్చుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ బీసీ స్టడీ సర్కిల్ లో ఉత్తమైన శిక్షణ తీసుకొని దానికి పట్టుదల జోడించి చదువుకొని పోటీ పరీక్షలలో విజయం సాధించడం గర్వకారణం అని అన్నారు. ఉద్యోగం సాధించమని ఇక్కడితో ఆపకుండా ఉన్నత స్థానాలకు చేరుకుని ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా ప్రతి ఒక్కరూ ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.విజయం కోసం మాత్రమే పని చేస్తే మంచి ఫలితాలు రావాలని, మనం చేసే ప్రతి పని అద్భుతంగా చేసినప్పుడు ఆటోమేటిక్ గా విజయవంతం అవుతామని అన్నారు. మనం చేసే ప్రతి పనిలో 100 శాతం మనం దృష్టి పెట్టాలని అన్నారు.మనకు సమాజం నుంచి నేర్చుకున్న పాఠాలు సరి చేసుకుంటూ పని చేస్తే విజయం సాధిస్తామని అన్నారు . ప్రతి ఒక్కరూ ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని పెట్టుకొని, దానినీ సాధించే దిశగా కృషి చేయడం వలనే మెరుగైన ఫలితాలు సాధిస్తామన్నారు.అనంతరం నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వారిని కలువా కప్పి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## మతిభ్రమించిన మాటలు మానుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

సత్తుపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి డాక్టర్ లక్కినేని రఘు నివాస గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా 40 పైగా గ్రామపంచాయతీలు బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు కైవసం చేసుకున్నారని ఆయన తెలిపారు. నూతన సర్పంచులుగా, ఉప సర్పంచ్లుగా,సభ్యులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి ఆయన ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. గడచిన ఎన్నికలలో పోలీస్ యంత్రాంగాన్ని, అన్ని మండలాల ఎస్సైలను తమ స్వార్ధానికి వాడుకొని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను అన్ని రకాలుగా బెదిరించి, వారిపై బైండోవర్ కేసులు విధించి భయభ్రాంతులకు గురి చేసినప్పటికీ ప్రజా తీర్పులో తమ పార్టీ అభ్యర్థుల విజయం సాధించారని ఆయన అన్నారు. ఈ ప్రజా తీర్పును జీర్ణించుకోలేక కోట్ల రూపాయలు వెదజల్లి అనైతికంగా గెలిచారని అవాకుల పేలుతున్నవారు ఓట్లు వేసిన ప్రజలను అవమానించేలా మాట్లాడటం తగదన్నారు. 15 సంవత్సరాల ప్రజా పరిపాలన అందించిన తన చరిత్రలో ఏనాడు అక్రమాలను ప్రోత్సహించలేదని, అలాంటి అవసరమే తనకు లేదని అన్నారు. ఈ నియోజకవర్గంలో ఇప్పుడున్న ఎమ్మెల్యేను అడ్డుపెట్టుకొని ఎమ్మెల్యే కానీ ఒక వ్యక్తి ఈ నియోజకవర్గ వ్యాప్తంగా ఇసుక మాఫియాను, మట్టి మాఫియాను ప్రోత్సహిస్తూ, సింగరేణి గ్రీన్ ఫీల్డ్ హైవే కాంట్రాక్టర్లను బెదిరించి కూడగొట్టిన డబ్బులు మీరే వెదజల్లారని మీలాగా దిగజారి మాట్లాడలేనని ఆయన స్పష్టం చేశారు. గతంలో వరద బాధితుల కోసం సేకరించిన లారీలకొద్ది బియ్యాన్ని పక్కదారి పట్టించి సొమ్ము చేసుకున్న చరిత్ర మాది కాదన్నారు.గంజాయిని, పేకాటలను ప్రోత్సహించే నాయకత్వం మాది కాదని అన్నారు. స్థానికంగా పెన వేసుకున్న సమస్యల పరిష్కారం కోసమే కొన్ని గ్రామాలలో మా నాయకులు ఏకగ్రీవానికి సహకరించారని,అంతమాత్రాన ఆ గ్రామాలలో మా పార్టీ లేదనుకోవడం మీ మూర్ఖత్వమే అవుతుందని ఎద్దేవా చేశారు. కులాన్ని అడ్డం పెట్టుకొని ఏనాడు తను రాజకీయం చేయలేదని గుర్తు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 40 గ్రామ పంచాయతీలను గెలుచుకొని, 40 కంటే తక్కువ ఓట్లతో 31 పైగా గ్రామపంచాయతీలు చేజారాయని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని స్పష్టంగా తెలుసుకున్న పై నాయకత్వం వారిపై వేస్తున్న అక్షింతలను భరించలేక మానసిక ధైర్యం కోల్పోయి మతి చలించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. నీ జీవితం కాంగ్రెస్ తోనే ప్రారంభం కాలేదని, గత ఎలక్షన్ టైంలో టిఆర్ఎస్ పార్టీ మారి కాంగ్రెస్ లోకి చేరిన సంగతి గుర్తుంచుకోవాలని అన్నారు. మా అభ్యర్థులు గెలవకపోతే మీ గ్రామ పంచాయతీలకు సంక్షేమ పథకాలు ఎలా వస్తాయో చూస్తానని అనటం నీ రాజకీయ అవివేకానికి నిదర్శనమని దుయ్యబట్టారు. నీ బెదిరింపులను ప్రజలు ఏమాత్రం పట్టించుకోలేదని గ్రహించి ప్రజా తీర్పును గౌరవించాలని కోరారు. మా పార్టీ బలపరిచిన సర్పంచులతో ప్రజాస్వామ్యబద్ధంగా, రాజకీయాలకతీతంగా ప్రజా సేవలు అందించే విధంగా వారితో మమేకమై సేవలందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మోసగాలను సమర్ధించే నాయకులం మేము కాదని స్పష్టం చేశారు. నిజమైన మోసగాళ్లనుగుర్తించి శిక్షించడానికి చట్టాలు,పోలీసులు, న్యాయస్థానాలు ఉన్నాయని అన్నారు. నియోజకవర్గంలో అన్ని రకాల మాఫియాలను ప్రోత్సహిస్తున్నది, తద్వారా డబ్బులు దండుకుంటున్నది ఎవరనేది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. త్వరలో జరగబోయే, ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపాలిటీ స్థానిక సంస్థల ఎన్నికలలో తమ పార్టీ విజయం ఖాయమని, కార్యకర్తలందరూ సైనికుల పనిచేసే గెలిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సత్తుపల్లి కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి, పెనుబల్లి కల్లూరు పట్టణ కేంద్రాలలో 50 పడకల ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలతో ప్రారంభానికి సిద్ధమై ప్రజాసేవలకు అందుబాటులో ఉన్నాయని, వాటిని ఎవరు ఏర్పాటు చేశారో ప్రజలందరికీ తెలుసునని అన్నారు. పనికిరాని రాజకీయాలకు పోయి, అవాకులు చవాకులు పేలే కంటే, నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి పెట్టి అన్ని హంగులతో సిద్ధమై ఉన్న నూతన ఆసుపత్రులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు డాక్టర్ లక్కినేని రఘు, కట్టా అజయ్ కుమార్, మాజీ ఎంపీపీ బీరవెల్లి రఘు,మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, చెన్నూరు సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు, కొరకోప్పు. ప్రసాద్, ముస్లిం మైనార్టీ సదర్ ఎస్డి రవుఫ్, ముసలి మైనార్టీ నాయకులు ఎస్కె కమ్లి, మండల టిఆర్ఎస్ నాయకులు కాటంనేని వెంకటేశ్వరరావు, పెద్ద బోయిన మల్లేశ్వరరావు, ఆర్యవైశ్య నాయకులు చారుగుండ్ల సందీప్, బానోతు కృష్ణ, సామ్యూల్, రమేష్, ఎండి ఇస్మాయిల్, ధర్నాసి కరుణాకర్, హరి, నందిగామ ప్రసాద్, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గురువాయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన బానోత్ బిక్షం నాయక్



**పాలేరు ఆర్.సి డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలం గురవాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం నూతన పాలకవర్గం చే ప్రమాణ స్వీకార కార్యక్రమం వైభవంగా జరిగింది .టిఆర్ఎస్ పార్టీ గురవాయిగూడెం సర్పంచి బానోత్. బిక్షం నాయక్ ఉపసర్పంచి పందిరి సంపత్ రెడ్డి వార్డు సభ్యులు 1. వార్డు పొట్ట బంతి రమాదేవి, 2. వార్డు పాలకుర్తి దుర్గారావు, 3. వార్డు బానోత్ శారద, 4 వార్డు భూక్య. నీల, 5వ వార్డు నాగిరెడ్డి ఉమా, 6. వార్డు బానోతు పద్మ,7. వార్డు పందిరి సంపత్ రెడ్డి 8వ వార్డు బానోత్ సతీష్ నాయక్ గ్రామపంచాయతీ కార్యదర్శి కుశ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన బాధ్యతలు చేపట్టిన ప్రజాప్రతినిధులను స్థానికులు గ్రామస్తులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరెడ్డి, వెంకన్న, సైదులు, గోవర్ధన్ రెడ్డి, రాంబాబు, చిన్న వీరయ్య ,గ్రామ ప్రజలు, యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తులందరికీ ఉచిత మినరల్ వాటర్ అందిస్తా ... బొడ్డు రోజాలక్ష్మి

- గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తాం
- ప్రజాసేవలో ప్రజల రుణం తీర్చుకుంటాను రోజా లక్ష్మి





**సత్తుపల్లి డిసెంబర్22(ప్రజా జ్యోతి)** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో అన్ని వార్డులు గెలిచిన బుగ్గపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ బొడ్డు రోజాలక్ష్మీ సర్పంచిగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కాకర్లపల్లి మాజీ సొసైటీ అధ్యక్షులు తుమ్మూరి శ్రీరాం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన సర్పంచ్ బొడ్డు రోజాలక్ష్మి, ఉపసర్పంచ్ పలగాని శ్రీనివాసరావు మరో 9 మంది వార్డ్ మెంబర్లను ప్రమాణస్వీకారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మంచి మెజారిటీతో గెలిచినందుకు బొకేలు,శాలువాలతో, నూతన పాలక వర్గాన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అత్యధిక మెజారిటీ ఇచ్చిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో కోతులు,కుక్కలు బెడద లేకుండా చూస్తానని, అభివృద్ధి దిశలో మరింత ముందుకు వెళతానని, గ్రామం మొత్తానికి ఉచితంగా మినరల్ వాటర్ అందిస్తానని, పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించి, అభివృద్ధిలో బుగ్గపాడును ముందు ఉంచుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి త్రివేణి విద్యార్థి ప్రాజెక్టు ఎంపిక



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఈ నెల 20,21 న రెండు రోజుల పాటు జరిగిన జిల్లా స్థాయి బాలల విధ్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల కు చెందిన విద్యార్థులు తయారుచేసిన మూడు ప్రాజెక్టులు ఒకటి ప్రథమ బహుమతిని, రెండు ద్వితీయ బహుమతిని గెలుచుకున్నవి.ప్రథమ బహుమతి గెలుపొందిన ప్రాజెక్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక ఐనది . ప్రథమ బహుమతి పొందిన ప్రాజెక్టు వివరాలు 8వ తరగతికి చెందిన హరి చరణ్ చేసిన క్రాప్ రెసిడ్యూ టు బయో అరోమాటిక్స్ జిల్లా స్థాయిలో మొదటి బహుమతి గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక ఐంది . 9వ తరగతికి చెందిన లోకేష్ సాయి చేసిన రైతా మిత్రా కి మరియు ఉత్తేజ్ చేసిన ఫైర్ ఫైటింగ్ రోబోట్ కి ద్వితీయ బహుమతులు లభించాయి .బహుమతులు సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యాశాఖ అధికారిని చైతన్య జైనీ జిల్లా సైన్స్ కోఆర్డినేటలు, పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, సీఏసీ నటరాజ్,సెంట్రల్ సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న,ముస్తఫా సైన్స్ ఇంచార్జ్ బాలాజీ ,క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

# కల్లూరు మండలంలో ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచులు

- అంగరంగ వైభవంగా ముస్తాబైన పంచాయితీ కార్యాలయాలు..
- పల్లెల్లో పండగ సందడి నెలకొన్నది.











**కల్లూరు డిసెంబర్ 22 ప్రజా జ్యోతి** కల్లూరు మండలంలో గత 15 రోజులుగా స్థానిక మహా సంగ్రామం నేడు ఎంపీడీవో ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా శాసనం ద్వారా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 నీమావళి విధుల ప్రకారం ప్రమాణ స్వీకారం చేసిన నూతన సర్పంచులు, శాసన అధికారుల ప్రణాళికలు మండల వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన సర్పంచుల కొలువులు. సోమవారం కల్లూరు మండల పరిధిలోని ఎరబోయినపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు అను నేను గ్రామపంచాయతీ సర్పంచ్ గా బాధ్యతలు చేపడుతున్నానంటూ కల్లూరు మండలంలో తొలి సర్పంచ్ ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా ఎర్రబోయినపల్లి గ్రామపంచాయతీలో మొదలుకొని కల్లూరు మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలలో నూతన సర్పంచ్ ల ప్రమాణ స్వీకారం చేశారు. భారీ ర్యాలీలతో సర్పంచ్ అభ్యర్థులు ప్రమాణస్వీకారం గ్రామీణ ప్రాంతాలలో పండుగ వాతావరణం నెలకొంది గ్రామపంచాయతీల లో మండల వ్యాప్తంగా చిన్నకోరుకొండి గ్రామపంచాయతీ ప్రెసిడెంట్గా బూదాటి గీత నారపురెడ్డి, తెలగారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎల్లమందల విజయలక్ష్మి, మర్లపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ చిన్నికృష్ణ, వెన్నవల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా కంచపోగు లక్ష్మి, పోచారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా కట్టా ధనమ్మ, పెద్ద కోరుకొండి గ్రామపంచాయతీ సర్పంచ్ గా దేవవరపు నాగమణి, చెన్నూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా జినుగు శ్రీనివాసరావు, యజ్ఞ నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా కంచ పోగు సుజాత,తాళ్లూరు వెంకటాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా నాయుడు వెంకటకృష్ణ, ఓబుల్ రా బంజర్ పంచాయతీ సర్పంచ్ గా మాలో ఉమా నరసింహ, ముచ్చారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా శీలం కోటేశ్వరి, పాయపూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా కోలేటి శ్రీనివాసరావు, లక్ష్మీపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా భూక్య రవీంద్ర నాయక్, బత్తుల పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా గుగులోతు ఉమారాణి, గోకారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా గుగులోతు శ్రీనివాసరావు, నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా గొల్లమందల వెంకటేశ్వరరావు, కొర్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా మోదుగు నాగజ్యోతి, పేరువంచ గ్రామపంచాయతీ సర్పంచ్ గా కీసర నిర్మల మోహన్ రెడ్డి, ముగ్గు వెంకటాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా వడ్లమూడి బేబీ స్వరాజ్య లక్ష్మి, చంద్రుపట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాటమనేని విజయలక్ష్మి, రఘునాథ్ గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా కుక్క సుధారాణి, మండల వ్యాప్తంగా సర్పంచులు ప్రమాణస్వీకారం చేశారు అనంతరం ఉపసర్పంచులు వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలంలోని అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరికలబోడు తండా, గ్రామ అభివృద్ధికి ముందుకు తీసుకెళ్తాం

- ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్,ఉప సర్పంచ్





**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్,సోమవారం తమ బాధ్యతలను స్వీకరించారు. పరికలబోడు తండా,గ్రామపంచాయతీలో కొత్త పాలకవర్గం ప్రమాణస్వీకారం సర్పంచ్ తేజావత్ శిరీష,గోపి, ఉప సర్పంచ్ ధరావత్ సుధాకర్,సర్పంచ్లు ప్రత్యేక అధికారుల సమక్షంలో ఉదయం 10.30 గంటలకు ప్రజల ఎదుట ప్రమాణ స్వీకరణ మహోత్సవం మరియు వార్డు సభ్యులకు ప్రమాణస్వీకారం చేయించారు. పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ మర్యాదపూర్వకంగా కలిసిన ఉపసర్పంచ్ సుధాకర్, అదే విధంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తమ ప్రజాప్రతినిధులను స్థానికులు గ్రామస్తులు పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం తమపై ఎంతో నమ్మకంతో గెలుపుకి కృషిచేసిన గ్రామ పంచాయతీ ప్రజలకు పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు మా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను గుర్తించి మెరుగైన పాలన అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పలువురు రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగాపోతుల విగ్నేశ్వర రావు వర్ధంతి



**కారేపల్లి, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి:** మాల మహానాడు వ్యవస్థాపక జాతీయ,అధ్యక్షులు కీర్తిశేషులు పోతుల విగ్నేశ్వర రావు 20వ వర్ధంతిని పురస్కరించుకొని సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లోని అంబేద్కర్ సెంటర్ వద్ద సింగరేణి మాల మహానాడు అధ్యక్షులు సోమందల రాములు ఆధ్వర్యంలో సోమవారం కీర్తిశేషులు విగ్నేశ్వర స్థూపం వద్ద మాల మహానాడు మండల అధ్యక్షులు సోమందల రాములు మాల మహానాడు జెండాని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షులు సోమందల రాములు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు హయాంలో మాలలను మోసం చేయడానికి ఆనాడు ప్రయత్నించగా ఆనాటి గవర్నమెంట్ ఎంప్లాయ్ గా పనిచేస్తున్న పోతుల విజ్ఞేశ్వర రావు తన ఉద్యోగానికి రాజీనామా చేసి మాల మహానాడును స్థాపించి ఎస్సీ వర్గీకరణను చేయడానికి వీల్లేదని పోరాటం చేయడం జరిగింది. తన కుటుంబం కాదన్న కుటుంబాన్ని వదులుకొని మాలల కోసం ఎస్సీలందరూ కలిసి ఉండాలని పోరాటం చేశాడు. ఆ పోరాటంలో తాను ప్రాణాలు కూడా కోల్పోవడం జరిగింది, తన త్యాగం ఎస్సీల కోసం చేయడం మరువలేనిది అని కొని ఆడారు. ఈ యొక్క కార్యక్రమంలో మాల మహానాడు గ్రామ శాఖ అధ్యక్షులు మైప పి రయ్య, పెద్దలు తలారి దేవ ప్రకాష్, చెవుల వెంకటేశ్వర్లు, చెవుల శ్రీను, మహిళ నాయకురాలు పప్పుల నిర్మల, మేదరి రాణి, సోమందుల వెంకటేశ్వర్లు, తులసి మొగ్గ శ్రీరాములు, రాజమల్లు, సోమందుల నాగరాజు, తొగర రాజా, తడికమల్ల నరేష్, గంపల వేణు, చెవుల చంద్రశేఖర్, చెవుల రామకృష్ణ, బొందల పెంటయ్య,వేణు, చెవుల రోహిత్, తోగర హరీష్, పాల్గొన్నారు.

# సింగరేణి మండలం లో నూతన పాలక వర్గాలు ప్రమాణ స్వీకారోత్సవం



**కారేపల్లి, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగినటువంటి గ్రామపంచాయతీ పాలక మండల ఎన్నికల్లో భాగంగా సింగరేణి మండలంలో మూడో విడతలో 41 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో ఆరు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా 35 గ్రామపంచాయతీలకు మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఈనెల 17వ తారీకు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో గెలుపొందినటువంటి పాలక మండల సభ్యులకు సోమవారం మండల పరిధిలోని 41 గ్రామపంచాయతీలలో ఆయా పంచాయతీ పరిధిలోని స్పెషల్ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శుల సమక్షంలో నూతన పాలక మండలి సభ్యులు ప్రమాణస్వీకారం నిర్వహించారు. ప్రమాణ స్వీకార అనంతరం సర్పంచులు, పాలకమండలి సభ్యులు మాట్లాడుతూ గత పాలకుల సూచనలు తీసుకుంటూ, పాలక మండలి సభ్యులందరం సమైక్యంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో డి ఎల్ పి ఓ రాంబాబు, ఎంపీడీవో బి. శ్రీనివాస్, ఎంపీ ఓ ఎం. రవీంద్రప్రసాద్, ఆయా గ్రామపంచాయతీల స్పెషల్ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాపటపల్లి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాము

- ప్రమాణస్వీకారంలో.. సర్పంచ్ ద్రాక్షవతి, ఉప సర్పంచ్ లక్ష్మి



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్లు,సోమవారం తమ బాధ్యతలను స్వీకరించారు. పాపటపల్లి గ్రామపంచాయతీలో కొత్త పాలకవర్గం ప్రమాణస్వీకారం సర్పంచ్ ఉయ్యూరు ద్రాక్షవతి, వెంకట్ నారాయణ, ఉప సర్పంచ్ అక్కినపల్లి లక్ష్మి, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారుల సమక్షంలో ఉదయం 10.30 గంటలకు ప్రజల ఎదుట ప్రమాణ స్వీకరణ మహోత్సవం మరియు వార్డు సభ్యులకు ప్రమాణస్వీకారం చేయించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తమ ప్రజాప్రతినిధులను స్థానికులు గ్రామస్తులు పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ విజయం తమపై ఎంతో నమ్మకంతో గెలుపుకి కృషిచేసిన గ్రామ పంచాయతీ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామ సర్పంచ్,ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ గౌడ్,రవీందర్.నాగేశ్వరరావు, కొండయ్య, శీను, లక్ష్మణ్ చౌదరి బ్రదర్స్,దంతాల రాజు, మల్లయ్య, ఉపేందర్ రావు, నాగటి వేల్లేశ్వర రావు, రవి, సుబ్బు, ఆరంపల బాబు, దుప్పటి నగేష్, ఉషా బాబు, అక్కెనపల్లి ఉపేందర్, సచ్చు లక్ష్మినారాయణ, నాగన్న, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు.

## కొలువు తీరిన కొత్త సర్పంచులు




**వేంసూరు డిసెంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్** మండలంలోని వివిధ పంచాయతీల్లో కొత్త సర్పంచులు ఈరోజు కొలుపు తీరారు ఈరోజు ప్రమాణ స్వీకారం చేసి కొత్త సర్పంచ్ లు బాధ్యతలు స్వీకరించారు గత రెండు సంవత్సరాల నుండి పంచాయతీ ఆఫీసులోఖాళీగా ఉన్నాయి ఇప్పుడు కొత్త సర్పంచ్ లతో చాలా ముస్తాబయి ఉన్నాయి జయలక్ష్మి పురం గడపర్తి శ్రీనివాసరావు, కేజీ మల్లెల కారుమంచి రజిని, కందుకూరు సర్పంచ్ మందపాటి వెంకటరెడ్డి, దుద్దేపూడి సర్పంచ్ మోరంపూడి అనసూయ,చిన్న మల్లెల సర్పంచ్ కుక్క పల్లి ధనలక్ష్మి, కుంచపర్తి సర్పంచ్ నెల్లూరి స్పందన, కల్లూరుగూడెం సర్పంచ్ పోట్లపల్లి శ్రీదేవి భాను, ఎర్రగుంటపాడు సర్పంచ్ చిలకా వసంతం, భీమవరం సర్పంచ్ వంట్ల రమేష్,లచ్చన గూడెం సర్పంచ్ పోతురాజు చక్రధర్ రావు,లింగపాలెం సర్పంచ్ ఎర్ర రమేష్,బీరపల్లి సర్పంచ్ రావూరి జయరావు, వేంసూరు సర్పంచ్ ఎం డి ఫక్రుద్దీన్, అడసర్లపాడు సర్పంచ్ కాటేజమలారావు, రాయుడుపాలెం సర్పంచ్ మేకల ఇందిర,చౌడవరం సర్పంచ్ నల్లబోయిన అంజమ్మ,శంభుని గూడెం సర్పంచ్ అర్వపల్లి నరసింహరావు,మర్లపాడు సర్పంచ్ కనుమల ఆంధ్రియ, వైయస్ బంజర సర్పంచ్ కనుమతిరెడ్డి రంగారెడ్డి,వెంకటాపురం సర్పంచ్ సాదు లక్ష్మి బరణిపాడు సర్పంచ్ పరస ప్రసాదరావు రామన్నపాలెం సర్పంచ్ కృష్ణ కుమారి ఈరోజు సర్పంచ్ స్థానాల్లో ఆశీనులయ్యారు.

## మాథ్స్ ఎగ్జిబిషన్ @ త్రివేణి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో మ్యాథ్స్ ఎగ్జిబిషన్ జరిగింది. డిసెంబర్ 22వ తేదీన జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో జరుగుతున్న మ్యాథ్స్ వారోత్సవాల్లో భాగంగా ఈరోజు మాథ్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది. ఈ వారం రోజులు గణితానికి సంబంధించి ఉపన్యాస పోటీలు, డ్రాయింగ్, గణితానికి సంబందించిన క్విజ్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ ఎగ్జిబిషన్లో విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన అనేక రకాలైన వర్కింగ్ మోడల్స్ ని ప్రదర్శించారు పైథాగర సిద్ధాంతాన్ని వివరిస్తూ వర్గములను వర్గమూలాలను ఘన దీర్ఘ కణాల యొక్క మూలాలు వివరణలతో కూడిన వివిధ రకాలైన వర్కింగ్ మోడల్స్ ను విద్యార్థిని విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించడం జరిగింది 350 పైగా విద్యార్థులు ఈ గణిత శాస్త్ర ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కృష్ణవేణి కళాశాల గణిత శాస్త్ర ఐ ఐ టి అధ్యాపకులు రాంబాబు,నవీన్ లు న్యాయ నిర్ణేతలుగా గా వ్యవహరించి విద్యార్థులు చేసిన ప్రాజెక్టులపై పలు సూచనలు చేశారు ఈ ప్రదర్శనలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించి, విజేతలకి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గణిత శాస్త్రం అన్ని శాస్త్రాలకు మూలమని,విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని వెలికి తీసే అద్భుతమైన శాస్త్రమని,కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణిలో విద్యార్థుల సృజనాత్మక ప్రతిభకు ఎల్లప్పుడూ పదును పెడుతూనే ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా,క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్,సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గేటు కారేపల్లి శివాలయంలో కళ్యాణ మండప నిర్మాణ భూమి పూజ

- దాత లకావతు బాసు.



**కారేపల్లి, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం మినీ కళ్యాణ మండప నిర్మాణం భూమి పూజ నిర్వహించారు. కామేపల్లి మండలం గోవింద్ రాల గ్రామానికి చెందిన శివ భక్తుడు లకావత్ బాసు శివుడు మీద ఉన్న భక్తితో గేట్ కారేపల్లి శివాలయం ప్రాంగణంలో సుమారు మూడు లక్షల రూపాయలతో కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టి నిర్మించి స్వామివారికి బహుమానంగా ఇవ్వాలని సంకల్పించారు. అందులో భాగంగా ఈరోజు నిర్మాణ భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరస ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కే. వేణుగోపాలచార్యులు,పరసా సనత్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ మండప దాత కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గేట్ కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య, ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసరావు, గ్రామస్తులు సాయిని తిరుపతయ్య,చెరుకూరి వెంకటేశ్వర్లు, చెరుకూరి నరసయ్య, పెరుమాళ్ళ ఏసు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలలో సత్తా చాటిన యస్.బి.ఐ.టి.



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**స్థానిక తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడలలో పలు విభాగాలలో తమ కళాశాల సత్తా చాటిందని యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. గతవారం 19, 20 తారీఖులలో కొత్తగూడెంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో ఈ ఘనత సాధించినట్లు తెలిపారు. గెలుపొందిన విజేతలు జనవరి నెలలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు.విజేతలను అభినందిస్తూ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి గెలుపొందిన విజేతల వివరాలను వెల్లడించారు. చెస్ లో యమ్.డి. ఐధీన్ మొదటి స్థానం, లాంగ్ జంప్ లో వి. వివేక్ మొదటి స్థానం, బ్యాడ్మింటన్ ఎం.యశ్వంత్, ఆర్. హరీష్ ద్వితీయ స్థానం, టెబుల్ టెన్నిస్ యమ్.డి.వాసిఫ్, ఐధీన్ ద్వితీయ స్థానం, 1500 మీటర్ల పరుగు పందెంలో డి. సాయి చరణ్ ద్వితీయ స్థానం, 100 మీటర్ల పరుగుపందెంలో ఎ. చరణ్, డి. సాయి చరణ్, బి. లికిత్, వి. వివేక్ తృతీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. వీటితో పాటు కబడ్డీ పోటీలలో తమ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు.విద్యతో పాటు క్రీడలు మానసిక, శారీరక ఎదుగుదలకు దోహదపడతాయని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. గెలుపొందిన విజేతలను, కోచ్ ఎ. జగదీశ్ ను ప్రత్యేకంగా అభినందించారు.పాలిటెక్నిక్ స్థాయిలోనే ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ముందు ముందు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డి. నాగ రాజు, డిప్లోమా ఇంచార్జ్ యమ్.డి. జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలకు కొత్త కళ

- రంగులతో ముస్తాబవుతున్న పంచాయతీభవనాలు



**వేంసూర్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్** మండలంలో పంచాయతీ భవనాలకు కొత్త కళ వచ్చింది అన్ని పంచాయతీ భవనాలు రంగులతో మెరిసిపోతున్నాయి తమను బలపరిచిన పార్టీలు రంగులతో పంచాయతీ ఆఫీసులో మెరిచిపోతున్నాయి ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తమ కొలువుతిరే ఆఫీసుల్లో తమకు నచ్చిన రంగులతో ముస్తాబు చేసుకుని అందులో కొలువు తీరనున్న కొత్త సర్పంచులు మొత్తానికి ఎప్పటినుంచో రంగులు లేక విలవిల ఆడుతున్న పంచాయతీ ఆఫీసులకు కొత్త కళ వచ్చింది.

## వరిగడ్డి వాముల దగ్ధం



**కల్లూరు డిసెంబర్ 22 ప్రజా జ్యోతి** కల్లూరు మండల కేంద్రంలోని పెద్దకోరుకొండి గ్రామపంచాయతీలో పాశం లక్ష్మీ నరసింహారావు మచ్చ నరసింహారావుల పది ఎకరాల లోని వరిగడ్డి దిండులు ఇంటి పెరట్లో గడ్డి వాము మేటలు వేయగా సోమవారం 11 గంటల సమయంలో అగ్ని ప్రమాదానికి గురై సంఘటన చోటుచేసుకుంది. పెద్ద ఎత్తున మంటలు పరిసర ప్రాంతాలు పూర్తిగా కనిపించకుండా పొగతో నిండిపోయాయి పూర్తిగా దగ్ధమయ్యాయి హుటాహుటిన గ్రామస్తులు సహాయంతో మోటర్లు బకెట్లతో నీరు పోసి మంటలను ఆర్పి వేయడానికి ప్రయత్నించారు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించటం జరిగింది. ప్రమాదానికి కారణాలు తెలియకపోయినా ఏటువంటి ప్రాణ నష్టం జరగలేదు

## ధర్మ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన జర్పుల కిరణ్మయి

**గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం. తుంబూరు దయాకర్ రెడ్డి**





**పాలేరు ఆర్.సి డిసెంబర్ 22 ప్రజాజ్యోతి:** గ్రామాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలని ఆయన సూచించారు. సోమవారం కూసుమంచి మండలం పరిధిలోని ధర్మ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ జర్పుల కిరణ్మయి , ఉపసర్పంచ్ వడిత్య. నాగేశ్వర రావు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ధర్మ తండా సర్పంచి. జర్పుల కిరణ్మయి ఉపసర్పంచి నాగేశ్వరరావు వార్డ్ సభ్యులు 1. భూక్య నాగరాజు, 2 ధరావత్ నాగమణి, 3.జర్పుల కవిత,4. జర్పుల. సునీత,5. జర్పుల. లాలు ప్రసాద్, 6.జర్పుల భారతి,7.వడిత్య.సుశీల, 8.వడిత్య.నాగేశ్వరరావు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ పంచాయతీరాజ్ డిఇ వంశీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ,ఉప సర్పంచ్ వార్డు సభ్యులను తెలంగాణ రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సర్పంచి ఉపసర్పంచి పాలకమండలి సభ్యులను అభినందించిన శాలువాలు కప్పి సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలతో ఎల్లప్పుడూ నిబద్ధతగా ఉంటుందని, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటియా, పోల్ సింగ్, చందు, సురేష్, కళావతి, నాగేశ్వరరావు, ఉపేందర్, శంకర్, గ్రామ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీనియర్ గణిత ఉపాధ్యాయులు పోలీసు సుధాకర్ కు ఘన సన్మానం



**మధిర ప్రజా జ్యోతి** శ్రీనివాస రామునుజన్ గారి జయంతి నీ మహాదేవపురం జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ నందు ఘనంగా జరిగింది. పాఠశాలలో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయుడు పోలె సుధాకర్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాదు సమాధానం ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి వెంకటేశ్వరరావు (డివి) టి సుబ్బారావు ఏ వినోద రావు వి రాములు జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులను అభినందించిన ... తుమ్మల యుగంధర్





**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:** రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి డాక్టర్ తుమ్మల యుగంధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పరికలబోడు తండా ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్,సోమవారం తమ బాధ్యతలను స్వీకరించారు. పరికలబోడు తండా,గ్రామపంచాయతీలో కొత్త పాలకవర్గం ప్రమాణస్వీకారం సర్పంచ్ తేజావత్ శిరీష,గోపి, ఉప సర్పంచ్ ధరావత్ సుధాకర్, వార్డు మెంబర్లు గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులను ఆయన అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి సర్పంచ్ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ విధి విధానాలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సమన్వయంతో పనిచేస్తేనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, మహమ్మద్ ఆశ్రిఫ్, బెల్లంకొండ వాసు, తుపాకుల శ్రీను, కూరపాటి ఉదయ్‌తో పాటు ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పరమేశ్వరి అను నేను.... రామన్నపాలెం నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవం.



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండలపరిధిలోని రామన్నపాలెం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు సోమవారం పంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి గోపీచంద్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి మాట్లాడుతూ రామన్నపాలెం గ్రామపంచాయతీ చరిత్రలోనే మొదటిసారిగా మహిళా సర్పంచ్ గా ఏకగ్రీవం చేసిన గ్రామస్తులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ పరమేశ్వరి అను నేను ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో గ్రామ ప్రజల దీవెనలతో ఉప సర్పంచ్ నందిగాం ప్రభాకర్ మరియు వార్డు సభ్యుల సహాయ సహకారలతో గ్రామ అభివృద్ధి ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని గ్రామ ప్రజలందరూ మాపై నమ్మకంతో గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు వారికి అన్నివేళలా అందుబాటులో ఉండి ఏ కష్టం వచ్చినా మీకు తోడుగా ఉంటూ గ్రామాన్ని ఎర్రుపాలెం మండలంలోనే ఆదర్శ వంతమైన గ్రామంగా తీర్చిదిద్దామని ఆమె అన్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం పాఠశాలలో ఆరోగ్య సేవలో మెరుగుదల కోసం కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రమాణ స్వీకార అనంతరం గ్రామ పెద్దలు నాయకులు నూతన ప్రజా ప్రతినిధులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మదుపల్లి చక్రి బొగ్గుల వెంకటేశ్వర రెడ్డి వేల్పుల చిన్ని బొబ్బిళ్ళపాటి పుల్లయ్య యరమల లక్ష్మి జిల్లెల్ల అనంతలక్ష్మి బలవంతపు సావిత్రి బొబ్బిళ్ళపాటి మాణిక్యం వెన్నపూస లక్ష్మీ సరస్వతి క్లస్టర్ ఇంచార్జ్ నందిగం సందీప్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయిలూరు నాగిరెడ్డి గుర్రాల బాలాజీ రెడ్డి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి బొబ్బిళ్ళపాటి బాబురావు జిల్లెల్ల వెంకటరామిరెడ్డి బొబ్బిళ్ళపాటి లోకయ్య బొబ్బిళ్ళ పాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన భూక్య. సావిత్రి కోటేశ్వరరావు



**పాలేరు ఆర్.సి డిసెంబర్ 22 ప్రజాజ్యోతి** తెలంగాణ రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ఆశీస్సులతో సోమవారం నూతనంగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఏకగ్రీవం అయినా లాల్ సింగ్ తండా గ్రామ సర్పంచ్. భూక్య సావిత్రి కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ గుగ్గులోత్ వసంత, వార్డు మెంబర్లు 1 వార్డు భూక్య. వనిత2. వార్డు దారవత్.ఉమా, 3. వార్డు దారవత్. వెంకన్న, 4. వార్డు గుగ్గులోతు వసంత, 5. వార్డు ధరావత్ శంకర్, 6. వార్డు మదర్ 7. వార్డు బాదావత్ నాగు,, 8. వార్డుభూక్య.శైలజ లాల్ సింగ్ తండా గ్రామ స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా లాల్ సింగ్ తండా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్ల సహకారంతో లింగారం తండా పంచాయతీని సమూలంగా పార్టీలకు అతీతంగా అందర్నీ కలుపుకొని అభివృద్ధి చేసుకుందామని తెలియజేశారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రజా ప్రతినిధులను స్థానికులు గ్రామస్తులు పుష్పగుచ్చలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధు, నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## లింగరామ్ తండ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన వడ్తిత్య పుష్పవతి రవి




**పాలేరు ఆర్.సి డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:** తెలంగాణ రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ఆశీస్సులతో గెలిపించుకున్న సందర్భంగా సోమవారం నూతనంగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైనటువంటి సర్పంచ్. వడ్తి త్య. పుష్పవతి రవి, ఉపసర్పంచి గుగులోత్ వేణు, వార్డు మెంబర్లు 1 వార్డు లలిత, 2. వార్డు కిషన్, 3. వార్డు భరత్ కుమార్, 4. వార్డు నాగేశ్వరరావు, 5. వార్డు అనిత, 6. వార్డు రక్కి 7. వార్డు మంగమ్మ, 8. వార్డు వేణు ఎంపీ ఓ రామ చంద్రరావు ప్రమాణ స్వీకారం చేయించారు. తెలంగాణ రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్ల సహకారంతో లింగారం తండా పంచాయతీని సమూలంగా పార్టీలకు అతీతంగా అందర్నీ కలుపుకొని అభివృద్ధి చేసుకుందామని తెలియజేశారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రజా ప్రతినిధులను స్థానికులు గ్రామస్తులు పుష్పగుచ్చలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, నాయకులు రామ్మూర్తి, మత్రుర్ , లచ్చు, సీతారాములు, శ్రీను, గ్రామ ప్రజలు యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాకరవాయి గ్రామపంచాయతీ సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన గూడూరు ఉపేందర్





**తిరుమలాయపాలెం ప్రజా జ్యోతి** తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో 257 ఓట్ల మెజార్టీతో గెలిచిన గూడూరు ఉపేందర్ సోమవారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు సర్పంచి పదవి పోటీకి నిలబెట్టిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ముందుగా నా హృదయపూర్వక ధన్యవాదములు అన్నారు. నాపై నమ్మకం ఉంచి నాకు ఓటేసిన ప్రతి ఒక్క ఓటరుకు పేరుపేరునా నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తూ కాకరవాయి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అందరితో కలిసి నడుస్తూ సమానత్వంతో పని చేస్తానని గ్రామ అభివృద్ధి నా ధ్యేయమని అన్నివేళలా అందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం

### బీఆర్ఎస్ జిల్లా నాయకులు బంకా మల్లయ్య



**ముదిగొండ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి ):** ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బంక మల్లయ్య పాల్గొని పాలకవర్గానికి పలు సూచన చేశారు. పాలకవర్గ సభ్యులు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలతో పాటు గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి. ప్రజల యొక్క సమస్యలను పరిష్కారం దిశగా కృషి చేయాలి. ప్రజలలో ఒదిగి ఉండాలి అభివృద్ధిలో ఎదిగి ఉండాలి. ఈ ఐదేళ్లలో అభివృద్ధి మార్క్ చూపించాలి. అనంతరం సర్పంచ్ కందుల బాలచంద్రరావు గారికి ఉప సర్పంచ్ రాయల శ్రీనివాసరావు కి శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోటి అనంత రాములు పార్టీ గ్రామ కార్యదర్శి షేక్ లాల్ సాహెబ్ బీఆర్ఎస్ వార్డు సభ్యులు మరియు మిత్రపక్షల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇనగాలి గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన గొల్లమందల అనసూర్య



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని ఇనగాలి గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన గొల్లమందల అనసూర్య సోమవారం సర్పంచిగా ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో గ్రామ ప్రజలందరూ కలిసిమెలిసి పనిచేయాలని మునిపెన్నడు జరగని రీతిలో గ్రామ అభివృద్ధిని జరిగించుకోవాలని ఆమె కోరారు ఉప సర్పంచ్, రవీందర్ రెడ్డి వార్డ్ నెంబర్లు , ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు.

స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు చేయూత

## 2,62,500 రూపాయల స్టేషనరీ, చలి నివారణ దుస్తులు పంపిణీ



**కల్లూరు, డిసెంబర్ 22, ప్రజాజ్యోతి:** కల్లూరు స్థానిక ఎం పీ పీ స్ పాఠశాల నందు సోమవారం స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్లూరు తహసిల్దార్ పులి సాంబశివుడు, దోసపాటి భాస్కర్ రావు ల ద్వారా 125 మంది విద్యార్థులకు షూస్, సాక్స్, టై, బెల్టు, అమెజాన్ సంస్థ బ్యాగులు, చలి నుండి విద్యార్థుల రక్షణ కోరకు చలి కోట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరకా రామారావు అందించారు. వీటి విలువ సుమారు 2,62,500/– ఉంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థుల నిజంగా చాలా అదృష్టవంతులు ఎక్కడో వేరే దేశాల్లో ఉండి ఇక్కడ కడు పేదరికంలో ఉన్న విద్యార్థులకు చదువు కొరకు కావాల్సిన అన్ని సామాగ్రి స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ ద్వారా సభ్యులు రామారావు విద్యార్థులకు అందిస్తూ ఇంతగా సేవా దృక్పథంలో చేస్తున్న దాతలు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ మంచి మనస్సుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సామాగ్రి విద్యార్థులు జాగ్రత్తగా వినియోగించుకొని బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మీకు సహాయం అందించిన స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు రామారావు, దాతలకు మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబు రావు, జల్ది రామకృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, గంపల శ్రీను, ఉబ్బన వేణు బాబు, ముజీమ్, సాయి దీపక్, వీరేందర్ మరియు ఉపాధ్యాయులు రమాదేవి, మామిడాల వెంకటేశ్వర్లు, అనిత కుమారి, ఫణి శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి కల్లూరు ఏ సీ పీ



**కల్లూరు డిసెంబర్ 22 ప్రజా జ్యోతి** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో టీజీ సి ఎస్ బిఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఏన్కూర్ పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో రేపల్లెవాడలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు నేవరాలకు పాల్పడుతున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో వాట్సప్ లో వచ్చే లింక్ ఓపెన్ చేయొద్దని పేర్కొన్నారు. సైబర్ నేరాల్లో విద్యా వంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీ లెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు.డిజిటల్ అరెస్ట్ అనేది చట్టంలో లేదని, ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని ఎవరైనా కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాల న్నారు. కార్యక్రమంలో సిఐ మత్తులింగం,ఎస్సై స ంధ ్య పాల్గొన్నారు సిబ్బంది పాల్గొన్నారు.



## సర్పంచ్ ఒంటెద్దు వెంకటమ్మ ను అభినందించిన ఎమ్మెల్యే రాగమయి

### ప్రజలకు మంచి పరిపాలన అందించండి రామనగరాన్ని కీర్తి ప్రతిష్టలతో నింపండి



**సత్తుపల్లి డిసెంబర్22(ప్రజాజ్యోతి ):** ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన ఒంటెద్దు వెంకటమ్మ ను సర్పంచ్ అభ్యర్థిగా ప్రమాణ స్వీకారం సోమవారం చేసినారు. అనంతరం సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ వారి ఆశీస్సులు కోసం,స్థానిక క్యాంపు కార్యాలయానికి వెళ్ళినారు. ఈ సందర్భంగా ఆమె వారిని బొకే, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రామనగరం గ్రామాన్ని కీర్తి ప్రతిష్టలతో అభివృద్ధిలో ముందు ఉంచాలని, ప్రజల నమ్మకాన్ని ఇంకా నిలబెట్టుకొని ఉత్తమ పంచాయతీ దిశగా ఉంచాలని తెలియజేశారు. అందరూ సమిష్టిగా,ఏమి కావాలన్నా గ్రామ అభివృద్ధికి అండగా నేనున్నానని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని, ఎవరికి ఎటువంటి సమస్యలు లేకుండా,ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ సర్పంచ్ గా నేనున్నాను అనే ధైర్యాన్ని ప్రతి ఒక్కరి గుండెల్లో నింపాలని తెలియజేశారు. అభివృద్ధికి ఇబ్బంది ఉండదని,రాష్ట్ర ప్రభుత్వం మనకే అండగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదల అభివృద్ధి సాధ్యమవుతుందని అదే దిశలో పరిపాలన ఉండాలని సూచించారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అడ్మిషన్ క్యాంపెయిన్




**మధిర, ప్రజాజ్యోతి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర అధ్యాపక బృందం 2025 26విద్యా సంవత్సరానికి అడ్మిషన్ క్యాంపైనింగ్ లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించడం జరిగింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని సదుపాయాలు ల్యాబ్స్, లైబ్రరీ, త్రాగునీరు,విశాలమైన తరగతి గదులు, వర్చువల్,డిజిటల్ క్లాస్ రూమ్స్ మొదలగునవే కాక ఎంతో సుశిక్షితులైన ఉన్నత విద్యావంతులైన అధ్యాపక బృందం ఉన్నారని కనుక స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి అరుణ,డా.ఎస్. ఇందిర,డా. పి.సుజాత, పి.మాధురి, ఎం.హారిక, పి.శ్రీనివాస్. నాన్ టీచింగ్ సిబ్బంది డి సునీల్,నరసింహారావు పాల్గొన్నారు.

## కట్టకూరు బీఆర్ఎస్ ఉప సర్పంచ్ కొత్తపల్లి పద్మ నాగార్జునకు ఘన సన్మానం



**ముదిగొండ డిసెంబర్ 22(ప్రజా జ్యోతి )** బీఆర్ఎస్ పార్టీ తరఫున ఉపసర్పంచిగా ఈరోజు ప్రమాణ స్వీకారం చేసిన కట్టకూరు గ్రామ ఉపసర్పంచ్ కొత్తపల్లి పద్మ నాగార్జునకు పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువాతో ఘనంగా సన్మానించారు తొలుత ఈ సందర్భంగా ఆమెప్రమాణ స్వీకారం చేశారు వీరితోపాటు పార్టీ వార్డు సభ్యులను సన్మానించి ప్రమాణం చేయించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచులే కీలకం



**చింతకాని డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి )**రేపల్లెవాడ సర్పంచ్ మడిపల్లి అంబికా సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మధిర నియోజకవర్గం చింతకాని మండలం రేపల్లెవాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మడుపల్లి అంబికా సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,ఖమ్మం డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ,ఖమ్మం డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.. ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారన్నారు.. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు భాధ్యతాయుతంగా పనిచేసి గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని అన్నారు. రా బోయే ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పన చేయాలని అన్నారు.

## గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

- **తుంబూరు దయాకర్ రెడ్డి**

**పాలేరు ఆర్.సి.డిసెంబర్22 ప్రజా జ్యోతి** గ్రామాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా పనిచేస్తూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలని ఆయన సూచించారు. సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ మేరకు మాట్లాడారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామంతో పాటు కూసుమంచి మండలంలోని కూసుమంచి, జీళ్లచెరువు, ధర్మ తండా, గొరీలపాడు తండా, గంగబండ తండా గ్రామాల్లో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను అభినందించి, శాలువాలు కప్పి సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలతో ఎల్లప్పుడూ నిబద్ధతగా ఉంటుందని, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన సర్పంచులు గా బాధ్యతలు చేపట్టి సర్పంచ్ షేక్ సిద్దిక్ శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్





**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** నేడు పువ్వాడ నగర్ గ్రామ పంచాయితీ కార్యాలయం నందు గ్రామం సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన గ్రామ సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులకు బొడ్రాయి సెంటర్ లో జరిగిన అభినందన సభ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు తనయులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్,హాజరై సర్పంచ్ షేక్ సిద్దిక్, ఉప సర్పంచ్ ఆదురి రాణి, వార్డ్ సభ్యులు మద్దిరాల శ్రీదేవి, సూరబోయిన రజిత లను శాలువాలతో సత్కరించారు.అనందరం గ్రామం తరుపున యుగంధర్ జ్ఞాపిక ను అందించారు సర్పంచ్ షేక్ సిద్దిక్ గ్రామం లో ఇంచార్జ్ లు వ్యవహరించి కాంగ్రెస్ గెలుపు లో కెలక పాత్ర పోషించిన ఇంచార్జ్ అశ్రీఫ్ కామపాటి వెంకన్న జ్ఞాపికలతో యుగంధర్ సర్పంచ్ సిద్దిక్ సన్మానించారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నగర్ అధ్యక్షులు దీపక్ చౌదరి గారు,మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధాకిశోర్ గారు, మండల నాయకులు గుత్తా వెంకటేశ్వరావు మరియు జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు

## వెంకటాపురం సర్పంచ్ గా బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ప్రమాణ స్వీకారం



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండలం పరిధిలో వెంకటాపురం గ్రామ సర్పంచ్ గా విజయం సాధించినా బొగ్గుల గోవర్ధన్ రెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు ఆయన తోపాటు పాలకవర్గ సభ్యులు కూడా ఒక్కొక్కరు నెంబర్లుగా ప్రమాణ స్వీకారం చేయటం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు భద్రాచలం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ చావా రామకృష్ణ పంపీ సాంబశివరావు, గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి కర్నాటి సుధాకర్ రెడ్డిగు డేటి బాబు మేకల రమేష్ కుంపటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ విపత్తు నిర్వహణ

- **జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి.**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ ఆధ్వర్యంలో హోమ్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు వరదలు,పారిశ్రామిక ప్రమాదాల విపత్తులపై స్థానిక రాంలీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో నిర్వహించిన మాక్ ఎక్సర్సైజ్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.డి.రామారావు పాల్గొని వైద్య ఆరోగ్యశాఖ పక్షాన విపత్తుల నిర్వహణ గురించి వివరించారు.పునరావాస కేంద్రంలో బాధితుల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక వసతి సదుపాయాలు, వైద్య సేవలు, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య ఏర్పాట్లు, అత్యవసర ఔషధాల నిల్వలు, ప్రథమ చికిత్స ఏర్పాట్లను డీ.ఎం.హెచ్.ఓ పరిశీలించారు. వరదల వంటి విపత్తుల సమయంలో ప్రజలకు సురక్షిత ఆశ్రయం, తక్షణ వైద్య సహాయం అందేలా ముందస్తు సన్నద్ధత ఎంతో అవసరమని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా విపత్తు పరిస్థితుల్లో సమర్థవంతమైన స్పందన ఉండాలని, ప్రజల ప్రాణ రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు తెలిపారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా.వేణు మాధవ రావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్యశ్రీ, సీ.హెచ్.వో.రాజేశ్వరి, హెచ్.ఈ.వో.వెంకట్ రెడ్డి, బద్రు, హెల్త్ సూపర్‌వైజర్ జయపాల్,ఏ.ఎన్.ఎం.లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదవాడి సొంతింటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే రాగమయి

- **ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే**



**సత్తుపల్లి డిసెంబర్22(ప్రజా జ్యోతి )**తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తక్కువ కాలంలోనే నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చింది,కాంగ్రెస్ ప్రభుత్వమేనని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం పట్టణంలోని 22వ వార్డు లో మునారి అనిత ఇందిరమ్మ ఇల్లు ఇటీవల మంజూరు అయింది. ఆ ఇంటి నిర్మాణం పూర్తి అవ్వటంతో శాసనసభ్యురాలు గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క సొంత ఇల్లు సంపాదించుకోవాలంటే కుటుంబానికి చిరకాల కోరిక నెరవేరునట్లేనని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తక్కువకాలంలోనే నిరుపేదల అభివృద్ధి మంచిగా జరుగుతుందని, ఆ దంపతులకు త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నందుకు అభినందనలు తెలియజేశారు. ఆనాడు నిరుపేదలకు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఈనాడు ఇచ్చేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని నిరుపేదల అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రాష్ట్రమంత్రుల ప్రజా పాలన అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, చల్లగుండ్ల కృష్ణయ్య,కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, డి ఎన్ చారి, ఇమామ్, మానుకోట ప్రసాద్, అనిల్,దూదిపాళ్ల రాంబాబు, జమలయ్య, రాజు, యూనిస్,కంటే అప్పారావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం

**కారేపల్లి, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నిక కాబడిన గ్రామపంచాయతీ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఎంపీవో ఎం. రవీంద్రప్రసాద్ సమక్షంలో గేటుగారేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కే. అనుష నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్ పూసం ఎల్లయ్య, ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసరావు,వార్డు సభ్యులు సపావతు నాగమ్మ ,సాయిని ఉమా రాణి, మూడు శ్రీనివాస్, బానోతు కల్పన, భూక్యా రమేష్, కుసుమ నాగరాజు లతో ప్రమాణ స్వీకారం చేయించారు. వార్డు సభ్యురాలు జక్కుల కావ్య అనారోగ్యంతో అందుబాటులో లేకపోవడం వల్ల ఆమె ప్రమాణ స్వీకారం చేయలేకపోయారు. అనంతరం డిఎల్పో మాట్లాడుతూ నూతన పాలకవర్గం గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలి, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి, గ్రామ పెద్దల, గ్రామస్తుల సూచన సలహాల ప్రకారము గ్రామ అభివృద్ధిలో పాల్పంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ దుగ్గిన్నెని శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, సాయిని తిరుపతయ్య,చెరుకూరి వెంకటేశ్వర్లు, గుడిపూడి నరసయ్య, జక్కుల కుమారు, చెరుకూరి నరసయ్య, గ్రామస్తులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.